క్లుప్తంగా

భోజన పథకం తనిఖీ



పెదపారుపూడి: స్థానిక హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని జెడ్పీటీసీ మండవ దేదీప్య సోమవారం పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా, రుచిగా ఉటుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనానికి సంబంధించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు పోషకాహారం అందుతోందన్నారు. ఉపాధ్యాయులు ఉన్నారు.

ఘనంగా వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం

పామర్రు: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో మాఘ మాసం సోమవారం సందర్భంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ఆవుపాలతో, పంచామృతాలతో, నవరసాలతో విశేషంగా అభిషేకాలను నిర్వహించి, శత సహస్ర నామాలతో అమ్మవారిని వైభవంగా పూజించారు. అనంతరం నివేదనలను సమర్పించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో అగ్నిగుండాన్ని ఏర్పాటు చేసి దానిలో అమ్మవారి సన్నివేశాన్ని కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఆలయ అర్చకులు ముత్తేవి మాధవ్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బొగ్గరపు జాలయ్య, భక్తులు మానేపల్లి రఘురాం, పరిశ నాంచారయ్య, బొగ్గరపు సాయిబాబు, బొగ్గరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జల కళ పథకంతో రైతులకు మేలు



వెంట్రప్రగడ(పెదపారుపూడి): జలకళ పథకం కింద పొలాల్లో ఉచితంగా బోర్లు ఏర్పాటుతో రైతులకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని జెడ్పీటీసీ మండవ దేదీప్య అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ మసిముక్కు వెంకట్రామయ్య పొలంలో జలకళ పథకం కింద సుమారు రూ.2.10 లక్షలతో ఉచిత బోరు ఏర్పాటు పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందన్నారు. జలకళ పథకం వల్ల సకాలంలో సాగునీరు అందుతుందన్నారు. అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఎం. నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాగరరాణి, ఉపాధి హామీ పథకం ఏపీవో స్ఫూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అ'పూర్వ' సమ్మేళనం



ముదినేపల్లి రూరల్: స్థానిక జెడ్పీహైస్కూల్ 1987–88 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ జీవిత విశేషాలను, నాటి స్మృతులను నెమరవేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులు బొర్రా సాయిరాజు, గూడవల్లి వెంకటేశ్వరరావు, చింతపల్లి రామమోహనరావు, ప్రసాద్, గంగరాజును పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. పూర్వ విద్యార్థులు కోడే చంటి, అహిరాజు, మాధవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

గృహ నిర్మాణాలకు శంకుస్థాపన



వెంట్రప్రగడ (పెదపారుపూడి): మండలంలోని అన్ని గ్రామాల్లో మెగా హౌసింగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం లబ్ధిదారులతో శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని వెంట్రప్రగడ జగనన్న కాలనీల్లో జెడ్పీటీసీ మండవ దేదీప్య ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ మండలంలో మొత్తం 74 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారన్నారు. ఈవోపీఆర్డీ ఎం.నాగిరెడ్డి, హౌసింగ్ ఏఈ మల్లిఖార్జున రావు, పంచాయతీ కార్యదర్శి సాగర రాణి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

- ఎమ్మెల్యే డీఎన్నార్
- ముదినేపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం



ముదినేపల్లిలో బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. ముదినేపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా పేదలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ముఖ్యమంత్రి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు పలు పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. నామినేటెడ్ పదవుల్లో 50 శాతం మహిళలకే కేటాయించి మహిళా పక్షపాతిగా పేరొందారన్నారు. రైతుభరోసా, ఉచిత పంటల బీమా అమలు చేస్తున్నట్టు తెలిపారు. పథకాలు దీర్ఘకాలం పాటు కొనసాగేందుకు జగన్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని అనేక పథకాలను ప్రజల కోసం ప్రవేశపట్టిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ప్రతిపక్షాలు దిగజారుడు చర్యలకు పాల్పడే ప్రమాదముందని విమర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, ఎంపీటీసీ సభ్యులు మరీదు నాగయ్య, జంపన కోటయ్య, కోటే ప్రవీణ్, వైస్ ఎంపీపీలు రాచూరి రాధా, చొప్పర్ల సునీత, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు నిమ్మగడ్డ భిక్షాలు, బొర్రా శేషుబాబు, ఈడే వెంకటేశ్వరరావు, కోమటి విష్ణువర్ధన్, మద్రివాడ వీరారెడ్డి, జాస్తి రాజేంద్రప్రసాద్, నర్రా వెంకటేశ్వరరావు, బేతపూడి వెంకటరమణ, శొంఠి నాగరాజు, లేళ్ల ఆంజనేయులు, ముంగర గోపాలకృష్ణ, బలే నాగరాజు, బోయిన రామరాజు, షేక్ అల్లాభక్షు, సోమా సత్యనారాయణ, శీలం రామకృష్ణ, సుధాబత్తుల వెంకటరమణ, వీరమల్లు కొండలరావు, పాము రవికుమార్, తహసీల్దార్ కే శ్రీనివాస్, ఎంపీడీవో పీ మల్లీశ్వరీ, పలు శాఖల ఏఈలు శ్రీనివాసరావు, శేషగిరిరావు, రవికుమార్, ఈవోపీఆర్డీ విజయసారధి, వీఆర్వో మధుసూదనరావు పాల్గొన్నారు.

బ్యాంకుల సుస్థిరతకు పొదుపే అండ

యూబీ డీజీఎం చంద్రకుమార సాహు



మాట్లాడుతున్న యూనియన్ బ్యాంక్ డీజీఎం చంద్రకుమార సాహు

పామర్రు: యూనియన్ బ్యాంక్ వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెద్ద మొత్తాలలో రుణం అందిస్తున్నందున వినియోగించుకోవాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ముంబై) డీజీఎం చంద్ర కుమార సాహు అన్నారు. సోమవారం స్థానిక పామర్రు యూనియన్ బ్యాంక్ శాఖలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు రుణాల వితరణ అనే అంశంపై, బ్యాంకుల సుస్థిరత వ్యాపారాభివృద్ధి అనే అంశాలపై వినియోగదారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయదారుల కోసం గోడౌన్లు, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుకు రుణాలను అందిస్తున్నామని అన్నారు. పౌల్ట్రీలు, డెయిరీ యూనిట్లు, రైస్ మిల్లుల ఏర్పాటుకు కూడా రుణాలు పొందొచ్చని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రుణాలకు నాబార్డు నుంచి సబ్సిడీ కూడా లభిస్తుందన్నారు. రుణాలు సకాలంలో చెల్లించిన వారు మరిన్ని రుణాలు పొందడానికి ఎక్కువ అవకాశం కలుగుతుందన్నారు. రుణాలు పొందిన లబ్ధిదారులు కొంత మొత్తాలను భవిష్యత్ అవసరాల కోసం తమ ఖాతాల్లో నిల్వ చేసుకోవాలని సూచించారు. ఖాతా దారులు తమ పొదుపుని పెంచుకుంటేనే బ్యాంక్‌లు సుస్థిరత సాధించి, మరిన్ని రుణాలను ఎక్కువ మందికి ఇవ్వడానికి వీలవుతుందన్నారు. పలువురు లబ్ధిదారులకు రుణాల మంజూరు పత్రాలను అందజేశారు. మచిలీపట్నం ప్రాంతీయ కార్యాలయం డీజీఎం ఎస్‌వీహెచ్ హరిరామ్, ఆర్డీవో కే వర్మ, పామర్రుశాఖ మేనేజర్ శేషగిరిరావు, సమీప శాఖలకు చెందిన మేనేజర్లు, ఆర్డీవోలు, వ్యవసాయ దారులు, ఖాతాదారులు, డ్వాక్రా మహిళలు, బిజినెస్ కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.

ధైర్యసాహసాలకు నిలువుటద్దం నేతాజీ



నేతాజీకి నివాళులర్పిస్తున్న క్లబ్ సభ్యులు



శృంగవరప్పాడు పాఠశాలలో నేతాజీ విగ్రహానికి నివాళి

గుడివాడటౌన్: స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధపోరాట ఉద్యమ కారుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తికి, ధైర్యసాహసాలకు నిలువుటద్దం అని తారకరామ వాకర్స్‌క్లబ్ గుడివాడ అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్ అలి, ఎం.బలరామ్ అన్నారు. స్థానిక కాకర్ల వీధిలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద క్లబ్ సభ్యులు ఆయన జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసిన ధీరుడు నేతాజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దాసరి సురేష్, సభ్యులు కే రామకృష్ణ, బొగ్గారపు తిరుపతయ్య, దండమూడి సీతారామస్వామి, డీ శ్యామ్‌బాబు, కే సాయిసుబ్రహ్మణ్యం, మెరుగుమాల బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు: నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతిని పలు గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. శృంగవరప్పాడు గ్రామ ప్రభుత్వ పాఠశాల వద్ద మాజీ సర్పంచ్ ఘంటసాల సీతారామాంజనేయులు నేతాజీ విగ్రహానికి నివాళులర్పించారు. కైకలూరు నిమ్మగడ్డ నాగభూషణం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేతాజీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేశారు. నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘ అధ్యక్షుడు చేబోయిన వీర్రాజు, ప్రధాన కార్యదర్శి బుర్ల నరసింహరాజు, కోశాధికారి గురజాల రవి పాల్గొన్నారు.

ప్రతిపక్షాలకు గుణపాఠం తప్పదు

- ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు
- ఎంపీటీసీ కోటయ్య ఆధ్వర్యంలో పలువురు వైఎస్సార్‌సీపీలో చేరిక



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)

ముదినేపల్లి రూరల్: ప్రతిపక్షాలకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం నేర్పి తీరుతారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండల కేంద్రమైన ముదినేపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు జంపాన కోటయ్య ఆధ్వర్యంలో ఇతర పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేశారు. జగనన్న సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ వర్తింపజేస్తున్నందున ఇతర పార్టీల శ్రేణులు వైఎస్సార్ సీపీకి ఆకర్షితులవుతున్నారని ఎమ్మెల్యే డీఎన్నార్ తెలిపారు. పార్టీలో చేరినవారిలో కోడూరు వెంకటేశ్వరరావు, రాజులపాటి ప్రసాద్, కట్టా ఫణి, మురాల కొండా, గారపాటి వాసు, భాను, వెనిగళ్ల ఫణికుమార్, చందన సీతారామం, మురాల ప్రవీణ్, రాజులపాటి నవీన్, బెజవాడ వేణు, బెజవాడ వరప్రసాద్, గుర్రపు నాంచారయ్య, కట్టా రామకృష్ణ మరో 30 మంది కార్యకర్తలున్నారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, బొర్రా శేషుబాబు, పార్టీకి చెందిన పలువురు నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగనన్న భూ రక్ష పథకం రైతులకు వరం

కైకలూరు: జగనన్న శాశ్వత భూ హక్కు – భూ రక్ష పథకం రైతులకు వరమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కైకలూరు మండలంలో రెండో విడత డ్రోన్ల ద్వారా సర్వే కార్యక్రమాన్ని పెంచికలమర్రు గ్రామంలో సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. 100 ఏళ్ల తర్వాత భూముల సర్వేను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాహసోపేతంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇందు కోసం అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ఈ ఏడాది జూన్ నాటికి సర్వే పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళిక రూపొందించారన్నారు. రైతులందరూ అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డీలు వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సైదు గాయత్రి సంతోషి, ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు కుర్రేళ్ల బేబీ, తహసీల్దారు బి.మురళీకృష్ణ, సర్పంచ్ జయమంగళ కాసులు, సర్వేయర్ ఫణి పాల్గొన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన

కైకలూరు వైఎస్సార్ గ్రీన్ విలేజ్‌లో గృహ నిర్మాణ పనులను ఎమ్మెల్యే డీఎన్నార్ సోమవారం పరిశీలించారు. ఆర్త హోమ్స్ ప్రతినిధులు, హౌసింగ్ అధికారులతో సమీక్ష చేశారు. లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

నేడు అజ్మీర్‌కు ముస్లింల పయనం

మచిలీపట్నంటౌన్: పవిత్ర యాత్రయిన హజ్రత్ ఖాజా గరీబున్ నవాజ్ ఉరుసులో పాల్గొనేందుకు మచిలీపట్నం నుంచి ముస్లిం భక్తులు మంగళవారం అజ్మీర్ బయలుదేరనున్నారు. అజ్మీర్ యాత్రకు రైల్వేశాఖ ప్రత్యేక రైలును ఏర్పాటు చేసింది. ఈ రైలులో అజ్మీర్‌కు వెళ్లే భక్తులు నవాజ్‌కు సమర్పించేందుకు వైఎస్సార్ సీపీ తరఫున చాదర్ పంపనున్నట్లు పార్టీ నగర అధ్యక్షుడు షేక్ సలార్‌దాదా సోమవారం తెలిపారు. ఉదయం 11 గంటలకు సలార్‌దాదా ఆధ్వర్యంలో జవ్వారుపేటలోని హజ్రత్ షా షరీఫ్ ఖలందర్ బాబా దర్గాలో, అనంతరం పచ్చమేడ వద్ద ఉన్న ఖాజా గరీబ్ నవాజ్, మహబూబ్ సుబానీ జెండా వద్ద ప్రార్థనలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

శివరాత్రి ప్రభ తయారీకి సాయం

తోట్లవల్లూరు: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రభబండి తయారీకి మెగా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) ఆర్థికసాయాన్ని అందజేసింది. భద్రిరాజుపాలెంలో జరిగే శివరాత్రి ఉత్సవాలకు అవసరమైన ప్రభ బండి రథం తయారీకి నిర్మాణదారుడు సాంబయ్యకు రూ.20 వేలను మెయిల్ సంస్థ ప్రతినిధి కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ దంపతులు సోమవారం సాయంత్రం అందజేశారు. దాత బాపిరెడ్డి దంపతులకు ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ చైర్మన్ ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

క్రైస్తవ శ్మశానవాటికలకు స్థలాలు ఇవ్వాలి



పామర్రు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో క్రైస్తవ శ్మశాన వాటికలకు స్థలం ఇవ్వాలని కోరుతూ ఏపీ క్రైస్తవ సంక్షేమ సంఘ అధ్యక్షుడుకొల్లాబత్తుల సాల్మన్ ఆధ్వర్యంలో సోమవారంఅర్జీ అందజేశారు. కార్యదర్శి ఎస్ సామ్యూల్,కోశాధికారి ఎం.మోషేలు పాల్గొని అర్జీని అందజేశారు. తహసీల్దార్ వీవీ భరత్ రెడ్డి మాట్లాడుతూ అర్జీని ఉన్నతాధికారులకు పంపి తగు విధమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ స్థలాలను అన్వేషిస్తున్నామని,వెసులు బాటుని బట్టి కేటాయిస్తామన్నారు.

బహుమతుల పంపిణీ



గుడివాడటౌన్: సంక్రాంతి సందర్భంగా వినూత్న పద్ధతిలో నిర్వహించిన రంగవల్లుల పోటీలో విజేతలకు సోమవారం బహుమతులుఅందజేశారు. వాసవీక్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన ఆన్‌లైన్ ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న మహిళలు వారి ఇంటిముందే ముగ్గులు వేసి వాటిని న్యాయ నిర్ణేతలకు వాట్సాప్ ద్వారా ఫొటోలు పంపితే విజేతలను ఎంపిక చేసి బహుమతులు ఇచ్చే కార్యక్రమం చేపట్టారు. విజేతలకు శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని పురస్కరించుకుని కుంకుమ పూజలు నిర్వహించి అనంతరం బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి తాడి నాగలక్ష్మి, ద్వితీయ బహు మతి గాదంశెట్టి సంధ్యారాణి, తృతీయ బహుమతి పీ దుర్గాదేవి సాధించారు. పట్టణ వైశ్యసంఘం అధ్యక్షుడు జవ్వాజి గంగరాజు, వాసవీక్లబ్ గుడివాడ అధ్యక్షుడు తిరివీధి వెంకట సుబ్బారావు, కార్యదర్శి చక్కా రామ్‌సుధీర్, కోశాధికారి ఎక్కల మణిదీప్, జిల్లా ఇన్‌చార్జ్ గాదె మోహన్‌బాబు, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ తాతా రజినీకుమారి, పరిశె వాణిశ్రీ, కటకం మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

380 మందికి వైద్య పరీక్షలు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న నిపుణులు

గుడివాడటౌన్: స్థానిక ఏఎన్నార్ కళాశాలలో ఎంజే నాయుడు హాస్పిటల్, అయాన్ ఐ హాస్పిటల్ విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎముకల వైద్య నిపుణుడు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నిత్యం వ్యాయామం చేయడం వలన 75 శాతం రోగాలు రాకుండా కాపాడుకోవచ్చన్నారు. వ్యాయామం ప్రాధాన్యతను ఆయన వివరించారు. అనంతరం పారుపూడి, భూషణగుళ్ల, వాంబే కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన 380 మందికి పైబడి రోగులకు ఎముకలు, కీళ్లు, నరాలు, కండరాల వ్యాధులు, నేత్ర సమస్యలకు పరీక్షలు నిర్వహించారు. నేత్రాల సమస్యలు ఉన్న వారికి ఉచిత చికిత్స చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కేఏస్ అప్పారావు, ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్, ఎంజే నాయుడు హాస్పిటల్ చైర్మన్ వావిలాల రజినీకాంత్, శర్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ కేపీ రెడ్డయ్య ఆదర్శనీయుడు

మంత్రి బొత్స సత్యనారాయణ



కేపీ రెడ్డియ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి బొత్స, పక్కన ఎమ్మెల్యే పార్థసారథి



మౌనం పాటిస్తున్న యాదవ సంఘ ప్రముఖులు



రెడ్డయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

కారకంపాడు(మొవ్వ): బందరు మాజీ పార్లమెంట్ సభ్యుడు కొలుసు పెద్ద రెడ్డయ్య నేటి రాజకీయ నాయకులకు, వెనుకబడిన వర్గాలకు ఆదర్శనీయుడని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ నెల 13వ తేదీన కేపీ రెడ్డయ్య మృతి చెందిన నేపథ్యంలో సోమవారం బొత్స సత్యనారాయణ కృష్ణా జిల్లా మొవ్వ మండలం కారకంపాడులోని రెడ్డయ్య గృహాన్ని సందర్శించారు. రెడ్డయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెడ్డయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రెడ్డయ్య కుమారుడైన పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథితో అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పార్లమెంటు సభ్యుడిగా, శాసన సభ్యుడిగా రాజీలేని నాయకుడిగా కొనసాగి తన ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని వెల్లడించారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్, పార్టీ మండలాధ్యక్షులు రాజులపాటి రాఘవరావు, నాయకులు అన్నే శ్రీనివాసరావు, బూరగడ్డ శ్రీనాథ్ తదితరులు పరామర్శించారు.

కేపీ రెడ్డయ్యకు నివాళి

కైకలూరు: మాజీ ఎంపీ, ఎమ్మెల్యే, అఖిల భారత యాదవ సంఘ ప్రముఖుడు కేపీ రెడ్డయ్య మృతి తీరని లోటని నియోజకవర్గ శ్రీ కృష్ణ యాదవ సంక్షేమ సంఘ సభ్యులు పేర్కొన్నారు. కైకలూరు సంఘ కార్యాలయంలో రెడ్డయ్య చిత్రపటానికి సోమవారం నివాళులర్పించారు. కొద్దిసేపు మౌనం పాటించారు. అనంతరం పలువురు వ్యక్తలు మాట్లాడుతూ ఆయన కుమారుడు ఎమ్మెల్యే పార్థసారథికి నిస్వార్థ రాజకీయాలను అందించిన మహోన్నత వ్యక్తి రెడ్డియ్య అన్నారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పెద్ద ఎత్తున యాదవ సంఘ నాయకులు హాజరయ్యారు.

గుడివాడ టౌన్: ప్రజా సేవకుడు, ప్రజా నాయకుడు అనే మాటలకు అర్థం కేపీ రెడ్డయ్య యాదవ్ అని పలువురు యాదవ సంఘం నాయకులు అన్నారు. స్థానిక ఎన్జీవోస్ హోమ్‌లో గుడివాడ నియోజకవర్గ యాదవ సంఘం ఆధ్వర్యంలో కేపీ రెడ్డయ్య యాదవ్ సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ధైర్యసాహసాలకు పెట్టింది పేరు కేపీ రెడ్డయ్య యాదవ్ అన్నారు. ఆయన మృతి సామాజికవర్గానికి, సమాజానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డొక్కు రాంబాబు, కఠారి రామ్‌కుమార్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తోట నాగరాజు, బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహరావు, బీసీ సంఘం నాయకులు కేఏస్ రాజా, దారం వెంకటేశ్వరరావు, పుట్టి హరికుమార్, తదితరులు నివాళులు అర్పించారు.

సబ్ ప్లాన్ చట్టం పొడిగింపు సీఎం చిత్తశుద్ధికి నిదర్శనం

ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్



పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

మొవ్వ: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని మరో 10 సంవత్సరాలు పొడిగిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయటం అభినందనీయమని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ సోమవారం పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై చిత్త శుద్ధితో పనిచేస్తున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మా గాంధీ, జ్యోతిరావు పూలే కన్న కలలు సాకారం కావాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరింతకాలం సీఎంగా కొనసాగాలన్నారు.

రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం శారద, పక్కనే కమిటీ చైర్మన్ రాంబాబు

పామర్రు(పమిడిముక్కల): జిల్లాస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి తమ హైస్కూల్ విద్యార్థులు ఎంపిక అయ్యారని తాడంకి హైస్కూల్ హెచ్‌ఎం ఎం.శారద కాంతా అన్నారు. సోమవారం స్థానిక మంటాడలోని జెడ్పీ హైస్కూల్‌లో విజేతలైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జిల్లా స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలు జరిగాయని తెలిపారు. అండర్–14లో ఎస్‌కే సమీర్, బీ సుధీర్, ఎస్‌కే.మోజమిల్, పీ ప్రవీణ్, కే.జస్విత, బీ జ్ఞానేశ్వరి, జీ మౌనిక, కే తేజేశ్వని, కే కావ్య అమృత, బీ పూర్ణిమ సాయి దుర్గ, కే గీతాంజలి ఈ పోటీల్లో ఎంపిక అయ్యారని అన్నారు. జిల్లా స్థాయిలో విజేతలైన వీరు ఈనెల 28వ తేదీ నుంచి 30 తేదీ వరకు భీమవరంలో జరిగే రాష్ట్ర స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీల్లో పాల్గొంటారని వివరించారు. విజేతలైన విద్యార్థులను వీరికి శిక్షణ ఇచ్చిన పీడీ జీ మురళి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కంభపు రాంబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

ముదినేపల్లి రూరల్: చర్చి పాస్టర్ ఉచ్చుల స్పర్జన్‌రాజు ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పెదగొన్నూరు ఇమ్మానియేలు చర్చిలో 30 మంది వృద్ధులకు గ్రామ ప్రముఖులు శ్రవణం పూర్ణచంద్రరావు, బత్తుల ప్రసాద్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. మత సంస్థలు సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని, స్పర్జన్‌రాజు అభినందనీయుడని వారు కొనియాడారు. కార్యక్రమంలో పాస్టర్ ఉచ్చుల విజయకుమార్, తాడంకి డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు 20లోగా పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ వెంకటమణి, పక్కన ఏఓ షేక్ జరీనా

మండవల్లి: మినుము పంట ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియ ఫిబ్రవరి 20వ తేదీ లోపు పూర్తి చేయాలని ఏడీఏ ఎ.వెంకటమణి తెలిపారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ సహాయకులకు సోమవారం శిక్షణ ఇచ్చారు. మినుము పైరు పూత దశలో ఉందని, పురుగు ఉంటేనే అవసరం మేరకు మందులు కొట్టాలన్నారు. మినుము పైరులో పొగాకు లద్దెపురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా ఎసిఫెట్ గ్రాము లేదా క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా నోవల్యురాన్ 1మి.లీ. లేదా థయోడికార్బ్ 1 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. బూడిద తెగులు నివారణకు లీటరు నీటికి 1 గ్రాము కార్బండిజమ్ లేదా 2 మి.లీ. హెక్సాకోనజోల్ లేదా 1 మి.లీ. డైఫెన్‌కోనసోల్ లేదా మైక్లోబుటానిల్ కలిపి 10, 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలన్నారు. హబ్ మేనేజర్ పద్మజా రాణి, మండల వ్యవసాయాధికారి షేక్‌జరీనా, వీఏఏలు తదితరులు పాల్గొన్నారు.